కర్నూలు । నంద్యాల
వార్త
24 జూన్ 2025 మంగళవారం పేజీలు 4


# ప్రజా సమస్యలను వేగంగా.. పరిష్కరించండి

**: పిజిఆర్ఎస్ దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలి : జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**



**కర్నూలు, జూన్ 23, ప్రభాతవార్త :** పిజిఆర్ఎస్ లో వచ్చిన ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జాయింట్ కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాల పై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని బియాండ్ ఎస్ ఎల్ ఏ వెళ్లకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు.. లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికపుడు చూడాలని ఎట్ టూ వ్యూ లో ఏ ఒక్క అర్జీ కూడా ఉండకూడదన్నారు... సిఎంఒ గ్రీవెన్స్ కు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 7, కర్నూలు ఆర్డీఓ వద్ద 4, పత్తికొండ ఆర్డీఓ వద్ద 3, కలెక్టరేట్ ఏఓ వద్ద 3, సర్వే ఏడి, విద్య శాఖ, పశుసంవర్ధక శాఖ, డిఆర్డిఏ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో.. తుపాకీ బుల్లేట్ల కలకలం..!



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్23, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం శ్రీశైలం మండలం శ్రీశైల మహాపుణ్య క్షేత్రంలో సోమవారంనాడు తుపాకీ బుల్లేట్లు కలకలం రెపాయి. క్షేత్రంలో వాసవీ త్రం రోడ్డు డివైదర్పై గుర్తు తెలియని వ్యక్తులు కవర్లో వదిలివెళ్లారు. ఈ విషయంను పారిశుద్య కార్మికులు గమనించడంతో విషయం బయటకు తెలిసింది. పోలీసులకు సమాచారం తెలియడంతో వెంటనే ఒకటవ పట్టణ పోలీసుల అక్కడికి హుటాహుటిన చేరుకోని పరిశీలించారు. లభ్యమైన వాటిలో 9పెద్ద సైజు బుల్లేట్స్, 4చిన్న సైజు బులేట్స్ దొరికాయి. అదే విధంగా అక్కడ ఒక ఎర్రటి గుడ్డ, నాలుగు వంకయ బాంబులు, ఎస్ఎల్ఆర్ తుపాకీ కవరు కూడా ఉన్నాయి. వీటిని అన్నింటిని ఒకటపట్టణ పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. ఈ విషయంపై టుటౌన్ సిఐ చంద్రబాబునాయుడు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం జరుగుతుంది. లభ్యమైన వాటిని జిల్లా ఉన్నాతాదికారులకు సమాచారం అందిచండం జరుగుతుంది. శ్రీశైలక్షేత్రంలో ప్రమాదకరమైన వంటివి లభ్యం కావడంతో ఒక్కసారిగా స్థానికులు ఉల్లికిపడినంతపనైంది. అ కవర్లును ఏవరు వదిలివెళ్లి ఉంటారు అనే కోణంలో పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.



# నల్లమలలో మళ్లీ మావోయిస్టుల,తీవ్రవాదుల.. కదిలికలా..!?

- శ్రీశైలంలో బయటపడ్డ పేలుడుపదార్థాలు
- తీవ్రవాదుల కదిలికలపై అనుమానం
- ఛత్తీస్‌గడ్‌లో మావోయిస్టు ప్రధాననేతలు మృతితో..

కార్యకర్తలు నల్లమలకు చేరారా?





**నల్లమల అడవి అంటే తీవ్రవాదులకు, మావోయిస్టులకు ప్రధాన కేంద్రంగా ఉండేది. నిత్యం మావోయిస్టులు, పోలీసుల ఎదురు కాల్పులతో నల్లమల అడవి మొత్తం భయం కరశబ్దాలతో అట్టుడికిపోయేది. అటవీప్రాంతం వెంట ఉన్న కుగ్రామాల్లోని అమాయకులను కూడ రక్షకభటులు మావోయిస్టుల ఏరివేతలో భాగంగా వేధించేవారు. ఒక వైపు మావోయిస్టులు మరోవైపు పోలీసుల బూట్లచప్పుడుతో వన్యప్రాణులు కూడ పారిపోయి తలదాచుకునేవి. ఇలాంటి తరుణంలో కేంద్ర, రాష్ట్ర బలగాలు తీసుకున్న కఠినచర్యల వల్ల మావోయిస్టుల కదలికలు చాలా వరకు ముగిశాయి. ఇలాంటి తరుణంలో...**

**నంద్యాల, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** మావోయిస్టులంతా ఛత్తీస్‌గడ్ ప్రాంతానికి వలసవెళ్లినట్లు తెలుస్తుంది. అక్కడ ఇటీవల కాలంలో మావోయిస్టు అగ్రనేతలను ఒక్కొక్కరిని పోలీసుబలగాలు ఏరివేయడంతో ప్రధాన అనుచరులంతా నల్లమల్లకు చేరారా అన్న అనుమానాలు పోలీసువర్గాలను వేధిస్తున్నాయి. అలాగే ఇటీవల ఇండియా–పాకిస్తాన్‌కు మధ్య నెలకొన్న కాల్పులు యుద్ధవాతావరణాన్ని తలపించాయి. దీంతో ఇండియాకు అగ్రరాజ్యాలన్ని మద్దతు పలకడంతో ఒక్కసారిగా పాకిస్తాన్ తోకముడుచుకుంది. అందులో భాగంగా కాల్పుల విరమణ ఒప్పందాలు జరిగాయి. అయితే తీవ్రవాదులు ఇండియాలోని ప్రధాన దేవస్థానాలపై గురిపెట్టినట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్న తరుణంలో శ్రీశైలంలో బయటపడ్డ పేలుడు పదార్థాలపై పోలీసువర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. ఈ పేలుడు పదార్థాలు మావోయిస్టులవా, తీవ్రవాదులవా అన్న కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. సోమవారం తెల్లవారుఝూమున శ్రీశైలం ఆర్యవైశ్యులసత్రం ముంగిట ఉన్న డివైడరుపై ఒక పెద్దబ్యాగును పారిశుద్ధ్యకార్మికులు గుర్తించి పోలీసులకు సమాచారమందించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని బ్యాగును సున్నితంగా తమ కోణంలో తెరిచారు. అందులో 9పెద్ద బుల్లెట్లు, నాలుగు ఎస్ఎల్ఆర్ బుల్లెట్లు, వాటిని ఉపయోగించడానికి వాడే నాలుగు సెల్ బ్యాటరీలు, నాలుగు నాటుబాంబులు, ఒక ఎర్రటి టవల్ బ్యాగులో లభ్యమయ్యాయి. ఎర్రటి టవల్‌ను ధరించడమంటే సహజంగా తీవ్రవాదులు కాని మావోయిస్టులు కాని గుర్తుగా ఉపయోగిస్తారు. అయితే దీనిని బట్టి చూస్తే ఛత్తీస్‌గడ్‌లో తీసుకున్న కఠిన నిర్ణయాల వల్ల మావోయిస్టులు తలదాచుకోవడానికి తిరిగి నల్లమల చేరారా, హిందూ దేవాలయాల్లో అతిపెద్దదిగా పేరుగాంచిన శ్రీశైలం దేవస్థానంపై తీ వ్రవాదుల కన్ను పడిందా అనే అనుమానాలను అక్కడి ప్రజలు, పోలీసులు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. అయితే పోలీసులు లోతుగా విచారణ జరిపి అసలు అక్కడికి పేలుడు పదార్థాలు ఎలా వచ్చాయి, దీనికి ఇంకేమైనా కారణాలు ఉన్నాయా అన్నది దర్యాప్తులో తేల్చాల్సి ఉంది.

## కూటమి ప్రభుత్వంలోనే.. అత్యంత ప్రాధాన్యత

**: మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి**

**నంద్యాల, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:** బనగానపల్లెలో మొహర్రం పండుగకు రూ. 10 లక్షలు నిధులు కేటాయింపు.. మొహర్రం పండుగకు నిధులు కేటాయింపుపై మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి హర్షం కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి బనగానపల్లె పట్టణంలో ముస్లిం మైనార్టీ సోదరుల పవిత్ర పండుగ మొహర్రంను నిర్వహించుకునేందుకు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం రూ. 10 లక్షలు కేటాయించడం పట్ల రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఇస్లాం సాంప్ర దాయం ప్రకారం ముస్లిం సోదరుల నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా నంద్యాల జిల్లా బనగానపల్లె పట్టణంలోని ఆస్థానంలో ఎంతో భక్తి, శ్రద్ధలతో మొహర్రంను నిర్వహించుకునేందుకు వీలుగా ఈనిధులు కేటాయించడం జరిగిందన్నారు.. స్థానికంగా తమ అభ్యర్ధన మేరకు జిల్లా మైనార్టీ శాఖ నుంచి రూ. 10 లక్షలు కేటాయించేందుకు వీలు కల్పించినందుకు స్థానిక ముస్లిం మైనార్టీ సోదరుల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి, సహచర మంత్రివర్యులు ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండీ ఫరూఖ్ గారికి ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.. రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీ సోదరుల సంక్షేమం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత కల్పిస్తోందన్నారు..



## శుభసూచికం.. ఆరుద్ర పురుగుల ఆగమనం..!

- రైతులకు నేస్తాలు ఆరుద్ర పురుగులు..
- పొలాల్లో ఆరుద్ర పురుగులు కనిపిస్తే వర్షాలు ఎక్కువని నమ్మకం..



**కోసిగి, జూన్ 23, ప్రభాతవార్త** ఆరుద్ర కార్తె పేరు వినగానే మొదట గుర్తుకొచ్చివి ఆరుద్ర పురుగులే.. వాతావరణం చల్లబడి, తొలకరి జల్లులు కురియగానే నల్లని నేలపై అవి ఎర్రని బొట్లుగా మెరుస్తూ కనిపిస్తాయి.. మృగశిర కార్తె ముగియగానే కాస్త వర్షపు జల్లులు పడుతుండగానే ఆరుద్ర పురుగులు నేలపై తిరుగుతూ సందడి చేస్తుంటాయి.. రైతులకు ఆనందం కలిస్తుంటాయి.. అన్నదాతలకు మేలు చేసేవి ఈ పర్యావరణ నేస్తాలు..ఇప్పటి తరానికి ఇవేమి తెలీయదు కానీ..పల్లెటూళ్లో ఉండే పెద్దవారికి ఓ 30 ఏళ్లు పైబడిన వారందరికీ ఈ పురుగులు ఏంటో అవి తీసుకొచ్చే సందేశాత్మక విషమేంటో స్పష్టంగా తెలుసు.. ఇవి రైతులు దుక్కులు దున్నాక పొలాల్లో సందడి చేస్తాయి.. వీటిని ఏ రైతు చంపడు.. ఎవ్వరిని చంపనీయడు..దేవతలకు, వరుణ దేవుడికి ప్రతి రూపంగా వీటిని భావిస్తారు..కొలుస్తారు.. అలాంటి ఆరుద్ర పురుగులు వర్షాలు బాగాపడే కాలం అవుతుందంటేనే మనుషలకు కనిసిస్తాయి.. ఈ పురుగులు గ్రామాల్లో కనిపించాయంటే రైతులు సంతోషంతో గంతులేస్తారు.. ఎందుకంటే ఆరుద్ర పురుగులు కనిపించాయంటే ఆ సంవత్సరం సంవృద్ధిగా వర్షాలు పడుతాయని సంకేతం.. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు, నిండుతాయనే ధీమా రైతుల్లో నెలకొంటుంది..ఈ ఆరుద్ర పురుగులు మనకు కనిపిస్తున్నాయంటే ఈసారి వర్షాకాలమైనట్టే.. ఆరుద్రతో రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.. బీడువారిన నేలలపై తొలకరి జల్లులు పడగానే బిలబిలామంటూ ఆరుద్ర పురుగులు నేలపైకి వచ్చేస్తాయి.. అలా ఆరుద్ర పురుగులు నేలపై కనిపిస్తే ఆ సంవత్సరం వర్షాలు ఎక్కువగా కురుస్తాయని.. రైతన్నలు చక్కగా వ్యవసాయం చేసుకోవచ్చయని అంటారు..అలా ఆరుద్ర పురుగులకు, రైతులకు అవినాభావ సంబంధం ఉంది.. ఎర్రగా, బొద్దుగా చూడ ముచ్చటగా ఉండే ఆరుద్ర పురుగు ఆగమనాన్ని రైతులు శుభసూచకంగా భావిస్తారు.. ఇక వ్యవసాయం పనులు మొదలు పెట్టుకోవచ్చని ఆనందంగా పొలాలకేసి మళ్లుతారు..

**ఆరుద్ర పురుగు అంటే:** మృగశిర కార్తె ముగియగానే ప్రారంభమయ్యే ఆరుద్ర కార్తెలో నేలపైకి వచ్చే ఎర్రని పురుగులే ఆరుద్ర పురుగులు.. ఎర్రగా, బొద్దుగా.. చక్కటి రంగులో మెరిసిపోయే ఈ అందమైన పురుగులు తొలకరి వర్షాలు కురవగానే కుప్పలు కుప్పలుగా కనిపించి కనివిందు చేస్తాయి.. వ్యవసాయ పనులు మొదలు పెట్టేందుకు ఆరుద్ర కార్తె అనుకూలమైంది.. ఈ కార్తెలో మాత్రమే కనబడే అరుదైన పురుగు ఆరుద్ర.. అందుకే దాన్ని ఆరుద్ర పురుగు అంటారు.. ఇవి ప్రకృతి నేస్తాలు.. సాధారణంగా ఈ ఆరుద్ర పురుగులు ఆరుద్ర కార్తెలో కనిపిస్తాయి.. ఈ పురుగులను రైతులు చూస్తే చాలు ఆనందంతో పరవశించిపోతారు.. ఎందుకంటే ఆరుద్ర పురుగులు కనిపించాయంటే ఈ సంవత్సరం వర్షాలు సంవృద్ధిగా కురుస్తాయని రైతుల నమ్మకం.. మనిషి స్వార్థం కోసం విచ్చలవిడి ఎరువులు, రసాయనాలు వాడుతూ పుడమి తల్లిని కాలుష్యాసారంగా మారుస్తున్నాడు.. దీంతో వీటి ఉనికికే ప్రమాదం ఏర్పడింది..ఈ ఆరుద్ర పురుగును కొన్నిచోట్ల పట్టుపురుగు అని, చందమామ పురుగు అని, లేడీ బర్డ్ అని ,ఇంద్రగోప పురుగు అనే పేర్లతో కూడా పిలుస్తారు.. ఇలా చాలా పేర్లు ఉన్న ఈ పురుగు చూడడానికి ఎర్రని ముఖ్మల్ బట్టతో చేసిన బొమ్మలాంటి పురుగులా ఉంటుంది.. ముట్టుకుంటేనే అత్తిపత్తి చెట్టు ఆకులా ముడుచుకోపోయే స్వభావం ఉన్న ఈ పురుగులు నేలమీద, కాసింత ఇసుక నేలల్లో, పచ్చిగడ్డి కాసింత ఉన్నచోట్లలో విరివిగా కనిపిస్తాయి.. ఈ అందమైన మెత్తనైన పురుగులు వర్షాకాలం తొలకరి వర్షాలు కురవగానే. బిలబిల మంటూ కుప్పలు కుప్పలుగా కనిపించి కనువిందు చేస్తాయి.. ఈ ఆరుద్ర పురుగులు గురించి నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది.. ఒకవేళ పొలాల్లో ఈ ఎర్రటి పురుగులు కనిపిస్తే వాటి అందాన్ని చూసి ఆస్వాదించండి..అల్ప ప్రాణులను కాపాడండి..

# లాప్రోస్కోపిక్ ద్వారా కఠినమైన మూడు సర్జరీ విజయవంతం

**కర్నూల్ హాస్పిటల్ జూన్ 23 ప్రభాతవార్త** గత వారం రోజులుగా కర్నూలు యూరాలజీ డిపార్ట్మెంట్లో ముగ్గురికి కఠినమైన సర్జరీలు లాప్రోస్కోపిక్ ద్వారా చేశారు ఇన్చార్జ్ హెచ్ వై డి డాక్టర్ పి ముత్యశ్రీ వాటి వివరాలు తెలియజేశారు 1కోడుమూరు కు చెందిన భువన పుత్ర సంచి మరియు కుడివైపు కిడ్నీ కి క్యాన్సర్ ఉంది దీనిని లాప్రోస్కోపిక్ పద్ధతిలో కిడ్నీ మరియు మూత్ర తొలగించారు2 ఎమ్మిగనూరుకు చెందిన శ్రీనివాసులు హెపటైటిస్ బి పేషెంట్ కి కుడి కిడ్నీలో క్యాన్సర్ ఉంది ఈ క్యాన్సర్ శరీరంలోని పెద్ద రక్తనాళాలు అయినా ఆర్య మరియు ఐ వి సి ఈ చుట్టూ పక్కల ఉంది గడ్డలు కి పాకి మరియు వాటికి అతుక్కుని ఉన్నాయి కిడ్నీ క్యాన్సర్ మరియు వాటితో పాటు సుమారు ఐదు సెంటీమీటర్లు ఉన్న మూడు గడ్డలు తీసివేశారు3 ఆత్మకూరుకు చెందిన అప్సల్ బి కి ఎడమ ఎండ్రినల్ గ్రంధిలో 12 సెంటీమీటర్ల క్యాన్సర్ గడ్డ ఉంది ఈ విధంగా అధిక బరువు ఉండటం వలన పెద్ద కోత లేకుండా లాప్రోస్కోపిక్ పద్ధతి ద్వారా విజయవంతంగా తీసివేయడం జరిగింది కాబట్టి ప్రజలు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో అన్ని సదుపాయాలు



ఉన్నాయని సూపర్డెంట్ సహకారంతోనే ఇవన్నీ చేయగలిగినమని తెలిపారు ఈ సందర్భంగా సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యూరాలజీ డిపార్ట్మెంట్లో ఇట్లాంటి సర్జరీలు చేసుకుని ఆరోగ్యంగా వెళుతున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు అంతేకాకుండా వీరు చాలెంజిగా తీసుకొని సర్జరీలు చేసినందుకు డాక్టర్లని అభినందించడం జరిగిందిఈ మూడు ఛాలెంజింగ్ తీసుకొని పరీక్షలు డాక్టర్ పి ముత్యం శ్రీ యూరాలజీ మరో అంకాలజిస్ట్ డాక్టర్ సేపూరి బాల రవితేజ మత్తు డాక్టర్ మురళి ప్రభాకర్ ఆధ్వర్యంలో విజయవంతంగా జరిగాయి ఈ ముగ్గురు పేషెంట్లు డిశ్చార్జికి రెడీగా ఉన్నారు అని తెలియజేశారు

# పట్టపగలే ఆత్మకూరులో.. భారీ చోరీ..!

: ఇరిగేషన్ అధికారి శరభారెడ్డి ఇంట్లో దొంగల బీభత్సం
: 60 తులాల బంగారు, రూ.27 లక్షల నగదు అపహరణ
: ప్రత్యేక బృందాలతో అన్వేషిస్తున్న ఆత్మకూరు అర్బన్ సీఐ రాము



**ఆత్మకూరు జూన్ 23,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలో పట్టపగిలే దొంగలు బీభత్సం సృష్టించారు ఆత్మకూరు పట్టణంలోని సాయిబాబా నగర్ లో నివాసముంటున్న జలవనరుల శాఖ ఏఈఈ శరభారెడ్డి ఇంట్లో దొంగలు చొరబడి భారీ దోపిడీకి పాల్పడ్డారు. సోమవారం ఉదయం జరిగిన ఈ ఘటనతో ఆత్మకూరు పట్టణంలో అలజడి నెలకొంది. వివరాల్లోకి వెళితే ఏఈఈ శరభ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా కేంద్రంలో విధులకు హాజరయ్యేందుకు వెళ్లగా.. కుటుంబ సభ్యులు ఇటీవల తమ కుమార్తె వివాహము జరుగగా ఫోటోషూట్ నిమిత్తము నల్ల కాల్వ సమీపంలోని వైయస్సార్ స్మృతి వనం వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దొంగలు పథకం ప్రకారం ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో దాచిన 60 తులాల బంగారం, 27 లక్షల రూపాయల నగదును దోచుకెళ్లారు. విధులు ముగించుకొని ఇంటికి వచ్చిన ఏఈఈ శరభారెడ్డి ఇంట్లో జరిగిన దొంగతనాన్ని గుర్తించి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.. వెంటనే స్పందించిన ఆత్మకూర్ అర్బన్ సీఐ రాము ఆధ్వర్యంలో ఘటనా స్థలానికి క్లోజ్ టీం, డాగ్స్వ్కర్డ్ బృందాలు చేరుకొని దర్యాప్తులను వేగవంతం చేశాయి. కాలనీలోని సీసీ కెమెరా ఫుటేజ్ ని పరిశీలించి నిందితుల కోసం గాలిస్తున్నట్లు సిఐ రాము పేర్కొన్నారు. పొట్ట



పగలు కేవలం రెండు గంటల వ్యవధిలో కోటి రూపాయలకు పైగా దొంగతనానికి పాల్పడిన ఘటనపై ఆత్మకూరు పట్టణంలో తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. ఇది దుండగులం చర్యానా లేక తెలిసిన వారి పనేనా అని కాలనీవాసులు, పోలీసులు అనుమానిస్తున్నారు. కేవలం ఒక ప్రదేశంలో దాచిన నగదు, బంగారు వస్తువులను మాత్రమే దుండగులు దొంగిలించారు, మరో ప్రాంతంలో ఉన్నటువంటి ఇతర ఆభరణాలను నగదును దుంగిలించకపోవడం అనుమానాస్పదం. ఇది కేవలం తెలిసిన వారి పనేనని పోలీసులు అనుమానిస్తున్నారు. పోయిన నగదు, బంగారు ఆభరణాలను త్వరిత గతిన రికవరీ చేసేందుకు పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు.

## విచారణతో న్యాయం

**: పోలీస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 88 ఫిర్యాదులు.**

**కర్నూలు, జూన్ 23, ప్రభాతవార్త :** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయం లో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసులు అధికారులు సోమ



వారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 88 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని పోలీసులు అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐలు శివశంకర్ , చిరంజీవి పాల్గొన్నారు.

## పత్తి పొలాన్ని.. నాశనం చేసిన దుండగులు..!

- రెండు ఎకరాల పంట ధ్వంసం
- రూ.లక్ష రైతుకు నష్టం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన రైతు
- నిందితులపై కేసు నమోదు





**మంత్రాలయం, జూన్23, ప్రభాతవార్త;** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలీస్‌స్టేషన్ పరిధిలోని సూగూరు గ్రామంలో ఓ రైతుకు చెందిన పత్తి పొలాన్ని కొందరు దుండగులు అక్రమంగా ట్రాక్టర్‌తో నాశనం చేశారు. వివరాల మేరకు.... మంలంలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన కడతట్ల శివ అనే రైతుకు సూగూరు గ్రామంలో సర్వేనంబర్ 26ఏ–2లో రెండు ఎకరాల పొలం ఉంది. ఈ పొలంలో నెల రోజుల క్రితం పత్తి పంటను సాగుచేశాడు. అయితే కల్లుదేవకుంట గ్రామానికి చెందిన రాముడు, ఈసప్ప, రాఘన్న, ఈరప్ప, ఖాసీం, ఆలూరు నరసప్ప, కురువ సత్య అనే వ్యక్తులు పొలాన్ని ధ్వంసం చేశారు. రైతుకు సుమారు రూ.లక్ష నష్టం వాటిల్లినట్లు రైతు ఆవేదన వ్యక్తం చేశారు. తనకు న్యాయం చేయాలని సీఐ రామాంజులకు రైతు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నూతన కమిషనర్ తీరుతో నంద్యాల మున్సిపాల్టీకి మంచిపేరు వచ్చేనా?





**నంద్యాల, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:**
నంద్యాల మున్సిపాల్టీకి మున్సిపల్ కమీషనర్ శేషన్న రాకతో మున్సిపాల్టీకి మంచిపేరు వస్తుందని ప్రజలు భావిస్తున్నారు. నూతన కమిషనర్ పారిశుద్ధ్యంపై ప్రజలకు మేలు చేస్తానని ప్రకటించడంతో ప్రజలు పనుల పురోగతితో సమస్యలు తొలగుతాయని ఆశిస్తున్నారు. నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రం , విజయనగర్ ప్రాంతాల్లో కాలువలు ఏర్పాటుచేసినప్పటికి కాలువలను అనుసంధానం చేయడానికి కాలనీవాసులే డబ్బులు వేసుకుని పనులు ప్రారంభించగా సగం పూర్తయిన తర్వాత కొందరు పనులకు ఆటంకం కల్పించారు. మున్సిపాల్టీ వారు నచ్చజెప్పే ప్రయత్నం చేయగా సిబ్బందితో వాదనకు దిగి దాడికి యత్నించారు. ఈ ఘటనను కఠినంగా తీసుకున్న మున్సిపాల్టీ వారు నాలుగునెలలైనా కాలువలను అనుసంధానించకపోవడంతో నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయింది. కొందరు మురుగునీటికాలువలను వారి ఆస్తులుగా భావించి నీరు చేరకుండ చేసి మున్సిపాల్టీని అప్రతిష్టపాలు చేస్తున్నారు. కాలువలు నిండి రోడ్లపైకి నీరు వస్తుండటంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. సీజనల్ వ్యాధులతో కాలనీలో పిల్లలు, వృద్దులు అనారోగ్యానికి గురైతే మున్సిపాల్టీ వారే బాధ్యత తీసుకోవాలని పట్టణ ప్రజలు సూచిస్తున్నారు. గత 20రోజుల నుంచి ప్రధాన రహదారిపై తీసిన కాలువను వదిలేయడంతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందని బాటసారులు చెబుతున్నారు. మున్సిపాల్టీ వారు కాలువలను అనుసంధానం చేసి ప్రజల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. మున్సిపల్ కమీషనర్ వెంటనే యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిస్తారని కాలనీవాసులు ఆశిస్తున్నారు.

## డిమాండ్ల సాధనకు రిలేదీక్షల్లో గ్రామ సర్వేర్లు



**బనగానపల్లె, జూన్ 23,ప్రభాతవార్తః**
తమ డిమాండ్ల సాధన కోసం ఈనెల 25 నుండి రిలేదీక్షలు చేపట్టనున్నట్లు గ్రామ సంఘం సర్వేర్ల సభ్యులు తెలిపారు. ఈమేరకు సోమవారం వారు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక తహశీల్దార్‌కు అందజేశారు. ఈసందర ్భంగా గ్రామ సర్వేర్లు మాట్లాడుతూ వారి డిమాండ్లను వివరించారు. జిఓ ఎంఎస్ నం.1 ప్రకారం హేతుబద్దికరణతో భాగంగా మిగులు సిబ్బంది అయిన 4722 మంది విఎస్ఓలపై సమగ్ర నివేదిక ఇవ్వాలి 2. జిఓ ఎంఎస్ నం.161 ప్రకారం గ్రేడ్-3 నుండి 2కు మార్చినందున పే స్కేల్‌లో మార్పులు చేయాలి. 3 అన్ని జిల్లాల్లో సీనియార్టి లిస్టు వెంటనే పబ్లిష్ చేయాలి. 4. గ్రేడ్-1 స్టేంత్ ఫైనల్ చేయాలి. 5.అర్హత గల వారికి పదోన్నతులు వచ్చేలా సర్వీసు రూల్స్‌లో మార్పులు చేయాలి. 6. ఇంతవరకు జరిగిన రీ సర్వేలో పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలి. మంగళవారం నుండి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నల్లబ్యాడ్జిలు ధరించి విధులకు హాజరుకావాలని వారు తీర్మాణించారు.

## ఆర్ఎస్ రంగాపురంలో వరుస ప్రమాదాలు



**బేతంచెర్ల, జూన్ 23, ప్రభాతవార్తః**
మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురంలో ఆదివారం రాత్రి జరిగిన ప్రమాదాని ్న మరువక ముందే సోమవారం ఉదయం కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న సంఘటన చోటుచేసుకుంది. మహానంది మండలం బొల్లవరం గ్రామానికి చెందిన మున్నీర్ బాష, మదార్ వలి బేతంచెర్ల గుటూపల్లె పెద్దరాజు స్వామి దర్గాకు వెళ్తుండగా ఆర్ఎస్ రంగాపురంలో కారు ఢీకొంది. దీంతో ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు.

## శ్రీచౌడేశ్వరీదేవి ఆలయ అభివృద్ధికి విరాళం



**బనగానపల్లె, జూన్ 23, ప్రభాతవార్తః**
మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీచౌడేశ్వరీదేవి అమ్మవారి దేవస్థానం ఆలయానికి సోమవారం సత్యసాయి జిల్లా ధర్మవరం వాస్తవ్యులు పుంకా సురేష్‌బాబు మరియు సునీత వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కొరకు రూ.25 వేల చందాను డెవలప్‌మెంట్ కమిటీ చైర ్మన్ పివి కుమార్‌రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందజేశారు. దాతలకు ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రహదారిసూత్రాలు తప్పనిసరిగా పాటించాలి

**- వాహనాలు తనిఖీ నిర్వహించిన ఎస్ఐ సురేష్‌బాబు**



**పాములపాడు రూరల్, జూన్ 23, ప్రభాతవార్తః**
ప్రతి వాహనదారుడు రహదారి సూత్రాలు తప్పనిసరిగా పాటించి రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు సహరించాలని పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు కోరారు. సోమవారం మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. తప్పనిసరిగా ప్రతిఒక్కరు లైసెన్ కలిగి ఉండాలని, మద్యంసేవించి డ్రైవింగ్ చేయరాదని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్‌ను దరించాలని, అలగే లైసెన్ ఆర్సీ కలిగి ఉండాలని తెలిపారు. సరైన పత్రాలు లేని 11 మందికి రూ.2,185లు జరిమాన విధించినట్లు తెలిపారు.

## నూతన టైపిస్ట్‌గా రూపసిరాజ్



**చాగలమర్రి, జూన్ 23, ప్రభాతవార్త:**
చాగలమర్రి పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో నూతన టైపిస్టుగా రూపసిరాజ్ నియమితులైనట్లు ఎంపిపి వీరభద్రుడు, ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్‌లు తెలిపారు. సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి, ఎంపిడిఓకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విధులను సక్రమంగ నిర్వహించి అందరి మన్ననలు అందుకుంటానని రూపసిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ బాబు, సర్పంచ్ గోవిందయ్య, రాజ్‌కుమార్, పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకుల వితరణ



**బేతంచెర్ల, జూన్ 23, ప్రభాతవార్తః**
పట్టణంలోని దుర్గాపేటకు చెందిన ఓ నిరపేద కుటుంబానికి జ్ఞానిధి సేవా సమితి ప్రతినిధులు సోమవారం నిత్యావసర సరుకులను వితరణ చేశారు. దుర్గాపేటకు నడ్డి వెంకటస్వామి నాగమ్మల కుమారుడు ఇటీవల అకాలం మరణం చెందడంతో కనీసం తినేందుకు కూడ తిండిలేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని ఆ కుటుంబానికి రెండు నెలలకు సరిపడు నిత్యావసర సరుకులు అందజేసినట్లు సంస్థ ప్రతినిధులు తిమ్మయ్య, మధు ఈశ్వర్, ఆనంద్, శివ, అఖీల్, మధు, యల్లయ్య, పివి ప్రసాద్, నరేంద్ర, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్యకు ఘనంగా వీడ్కోలు



**నంద్యాల, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి:**
నూతనంగా నంద్యాల జిల్లా ఏర్పాటైనప్పటి నుంచి డిపిఆర్ఓగా, ఇంచార్జి డిఐపిఆర్ఓగా సమర్థవంతంగా పనిచేసి అన్నమయ్య జిల్లాకు బదిలీ అయిన జె.మల్లికార్జునయ్యకు నంద్యాల జిల్లా సమాచార పౌరసంబంధాలశాఖ సిబ్బది సోమవారం కలెక్టరేట్‌లో ఆత్మీయవీడ్కోలు పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లికార్జునయ్య నుంచి నూతనంగా బాధ్యలు స్వీకరించిన సిహెచ్.పురుషోత్తం, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్, పబ్లిసిటి అసిస్టెంట్లు ఆంజనేయులు, ఇస్తాకర్ అహ్మద్, ఇతర అధికారులు, సిబ్బంది డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్య చేసిన సేవలను కొనియాడారు. ఆయనతో తమకు ఉన్న అనుబంధాన్ని వివరించారు. డిపిఆర్ఓగా ఇక్కడ పనిచేసిన కాలంలో సమాచారశాఖకు అటు జిల్లా ఉన్నతాధికారులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు వచ్చిందని, శాఖలోని ఉన్నతాధికారుల మన్నన్నలు అందుకున్నారని ప్రశంసించారు. బదిలీ వెళ్తున్న డిఐపిఆర్ఓ మల్లికార్జునయ్య మాట్లాడుతూ నూతన జిల్లాలో ఒడిదుడుకులను అధిగమించి జిల్లా ఉన్నతాధికారులు, డిఐపిఆర్ఓ, సిబ్బంది మీడియా మిత్రుల సహకారంతో సమాచారశాఖలో సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలిగానన్నారు. ప్రతి ఒక్కరి సహకారం వల్లనే విజయవంతంగా విధులను నిర్వహించామని, ఇక్కడ చేసిన సేవలు ఎంతో సంతృప్తి నిచ్చాయని, ఇందుకు సమిష్టి కృషి కారణమని పేర్కొన్నారు. కష్టపడి పనిచేస్తే ఎవరికైనా గుర్తింపు వస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా శాఖాపరంగా తన అనుభవాలను వారితో పంచుకున్నారు.విధి నిర్వహణలో తనకు సహకరించిన అధికారులకు, సిబ్బంది, మీడియామిత్రులు ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార ్యక్రమంలో సమాచారశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేంత వరకు ఉద్యమాలు




**నందికొట్కూరు,జూన్ 23,ప్రభాతవార్త:**
అర్హులైన పేదలందరికి ఇళ్ళ స్థలాలు ఇచ్చేంత వరకు ఉద్యమాలు చేస్తామని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు పిక్కిలి. వెంకటేశ్వర్లు, ఎస్.నాగార్జున తెలిపారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేసి తహసిల్దార్ బి.శ్రీనువాసులుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు గత ప్రభుత్వం ఒక సెంట్ పేద ప్రజలకు ఇచ్చిందని విమర్శించిన కూటమి పార్టీలు మేము అధికారంలోకి వస్తే గ్రామీణంలో మూడు సెంట్లు, పట్టణంలో రెండు సెంట్లు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన ఇంత వరకు ఒక్కరికి స్థలం ఇచ్చింది లేదన్నారు. సూపర్ సిక ్సలో భాగంగా మహిళలకు రూ.1500లు, ఉచిత బస్సు సౌకర్యం, నూతన రేషన్‌కార్డు, పించన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఏసన్న, ససుధాకర్, ఏఐసిసిటియు నాయకులు సోమన్న, రామకృష్ణ, ఎల్లనాయుడు, మహిఇళా సంఘం నాయకురాలు బీబీ, లక్ష్మిదేవి, మల్లేశ్వరమ్మ, శ్యామల పాల్గొన్నారు.


## డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి బిజెపి ఘన నివాళీలు



**పత్తికొండ,జూన్ 23,ప్రభాతవార్త:**
భారత జనసంఘ్ వ్యవస్థాపకులు జాతీయోధుడు, రాజకీయ తాత్వికుడు డా.శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 73వ వర్ధంతి సంధర్భంగా బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. సోమవారం స్థానిక కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు కరణం నరేష్ అధ్యక్షతన అసెంబ్లీ కో-కన్వీనర్ గోవర్ధన్‌నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా వక్తలు మాట్లాడుతు డాక్టర్.ముఖర్జీ సమైఖ్యతకు నిలువెత్తు ప్రతి రూపం ఈర్టికల్ 370 రద్దు ఆయనన స్వప్నం ఆయన జీవితం, త్యాగం భవిషత్తు తరాలకు సూర్థిగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాలేకరు వీరేష్, బజెపి రాష్ట్ర కౌన్సిలింగ్ సభ్యుడు దండి మల్లికార్జున, కళళాకారుల సంఘం జిల్లో కన్వీనర్ రాంమోహాన్, కిసాన్ మోర్చా జిల్లా ఉపధ్యాక్షుడు గోరంట్ల, సీనియర్ నాయకులు కన్నం చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం...

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుమ్ము వెంకటేశ్వర్లు పిలుపు**



**ఆలూరు, జూన్23, ప్రభాతవార్త;**
ఎమ్మార్పీఎస్ వ్యవస్థా ్కులు మందాకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థా ్క దినోత్స వాన్ని గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుమ్ము వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం ఆలూరులోని ఆర్అండ్‌బి అతిథిగృహంలో నిర్వహించిన ఎంఆర్‌పీఎస్ కార్యకర్తల సమావేశాన్ని ఎంఎస్‌పీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల గాదిలింగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఎస్సీ వర్గీకరణ జరిగిన తర్వాత మొదటిసారిగా జూలై 7వ తేదీన జరిగే వ్యవస్థా ్క దినోత్స వ వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరణలు ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా మాదిగ సామాజికవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు చంద్రశేఖర్, ఎంఆర్‌పీఎస్-ఎంఎస్‌పీ సీనియర్ నాయకులు సుధాకర్, ఉచ్చురంగప్ప, గంగాధర్, ఎంపీటీసీ మల్లి, బి.మల్లయ్య, కిషోర్, మహేష్, సుధాకర్, బి.మల్లి తదితరులు పాల్గన్నారు.

## గ్లోబల్ జీనియస్ స్కూల్‌ను సీజ్ చేయాలి

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్‌కుమార్ డిమాండ్**



**దేవనకొండ, జూన్23, ప్రభాతవార్త;**
గ్లోబల్ జీనియస్ స్కూల్‌ను సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో ఆందోళన నిర్వహించి, ఎంఈఓ తిమ్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శరత్‌కుమార్ మాట్లాడుతూ మండలకేంద్రంలోని గ్లోబల్ జీనియస్ పాఠశాల ఎలాంటి ప్రభుత్వ అనుమతులు పొందకుండా నడుస్తుందని ఆరోపించారు. రంగురంగుల కరపత్రాలు, పెద్దపెద్ద ఫ్లెక్సీలతో ప్రచార ఆర్భాటాలు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి అధిక ఫీజులను వసూలు చేస్తున్నారన్నారు. రేకుల షెడ్లలో తరగతులు నిర్వహిస్తూ పెట్రోల్ బంకుకు కూతవేటు దూరంలోనే పాఠశాల నిర్మాణం చేపట్టి విద్యార్థులను మరింత ప్రమాదంలోకి నెట్టే ప్రయత్నాలు యాజమాన్యం చేస్తుందని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా శ్యామప్రసాద్‌ముఖర్జీ వర్ధంతి వేడుకలు



**కౌతాళం, జూన్23, ప్రభాతవార్త;**
జనసంఘ్ వ్యవస్థా ్పకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ 73వ వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ, బీజేపీ మండలాధ్యక్షులు వెంకన్న ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ జనసంఘ్ నుంచి వచ్చిందని, నేడు బీజేపీ దేశంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిందంటే దానికి కృషి, పట్టుదల శ్యామ ప్రసాద్ ముఖర్జీ కృషి వల్లే అని చెప్పారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. ప్రతిఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ముఖర్జీ సైద్ధాంతిక సిద్ధాంతమే భావితరాలకు స్ఫూర్తిగా చేసుకోవాలన్నారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌతాళం మండల అధ్యక్షులు వెంకన్న, నాయకులు రామచంద్ర, విజయ్, రమేష్, యల్లయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం



**హోళగుంద, జూన్ 23, ప్రభాతవార్త :**
హుళగుంద మండలం ఇంచార్జి కెంచప్ప మాదిగ ఆధ్వర్యంలో ఎం ఆర్ పి ఎస్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిన్నారు ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులు : కర్నూలు జిల్లా ఎంఆర్పిఎస్ ఇన్చార్జులు పులికుంట్ల గోపి మాదిగ, దుమ్ము (చిన్న) వెంకటేశ్వర్లు మాదిగ పాల్గొని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాలు వర్గీకరణ సుదీర్ఘ ఉద్యమ చరిత్ర పార్టీలు చేసిన మేలు ఇబ్బందులను వివరించారు. జూలై ఏడున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్స వాన్ని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు ప్రతి మాదిగ పల్లెల్లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ దండోరా జెండా ఆవిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో నియోజకవర్గ కోఇంచార్జి మల్లికార్జున మాదిగ, సీనియర్ నాయకులు చిన్నహేట దేవప్ప, మల్లి, లింగంపల్లి శేషగిరి,తిమ్మయ్య, నాగరకన్వీ వెంకటేష్,పల్లి ఈరన్న,గోవర్ధన్, దుర్గాప్రసాద్, ఉలేష్,బుసనం, హెబ్బటంఉసెని,బజారప్ప,యోహాను,నగేష్, దేవప్ప,రాజు ఆధ్వరంలో హుళగుంద గ్రామ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మృత్యుంజయ మాదిగ, ఉపాధ్యక్షులుగా దేవేంద్ర, ప్రధాన కార్యదర్శి కొమ్ము సాయి బేస్, కార్యదర్శులు మల్లికార్జున, ప్రచార కార్యదర్శి వీరేష్, కోశాధికారి నాగరాజు మాదిగ, గౌరవ అధ్యక్షులుగా బసప్ప డి వెంకటేష్, కార్యవర్గ సభ్యులుగా సిద్ధు, కొమ్ములగప్ప,ఉలిగేష్ లను ఎన్నుకోవడం జరిగింది మండలంలోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, అన్ని గ్రామల ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం తోనే విద్యార్థులకు న్యాయం



**ఆస్పరి,జూన్ 23,ప్రభాతవార్త:**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రావడంతోనే విద్యార్థులకు న్యాయం జరిగిందని టిడిపి నాయకులు సతీష్‌కుమార్,జనసేన నాయకులు సోమశేఖర్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన అస్పరిలో సస్తానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి ఆధ్వర్యంలో విద్యార్థులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు, డిప్యూటి సి.ఎం.పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు గత ప్రభుత్వంలో ఇంట్లో ఒక్కరికే తల్లికి వందనం వర్తించేదని, కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం వర్తించేలా డబ్బులు తల్లుల ఖాతాలో వేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. విద్యార్థులు చక్కగా చదివి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మేకల రంగనాథ్, మహేష్, కుంబాల యుగంధర్, మహేష్, మారేషష్, జనసేన ననాయకులు వీరేషష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతికై ఉద్యమిద్దాం



**ఆస్పరి,జూన్ 23,ప్రభాతవార్త:**
ఎన్నికల ముందు కూటమి పార్టీలు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇచ్చిన హామీ అమలుకై ఉద్యమిద్దామని ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శిలు లక్ష్మన్న, రమేష్ పిలుపు నిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లోడుతు మన రాష్ట్రంలో నిరుద్యోగ భృతి చెల్లిస్తామని చంద్రబాబు నమ్మించి అధికారంలోకి వచ్చాడని, అధికారం చేపట్టి ఏడాది పూర్తి అయిన హామీని అమలు చేయడంపదని, కావున యువత పెద్దఎత్తున ఆంథోళనలు చేపట్టి నిరుద్యోగ భృతిని సాధించుకుందామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరంజని, రంగస్వామి,సురేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిభంధనలు పాటించాలి



**తుగ్గలి,జూన్ 23,ప్రభాతవార్త:**
మండలంలో ప్రైవేట్ పాఠశాలలు తప్పని సరిగా ప్రభుత్వ నిభంధనలు పాటించాలని లేని పక్షంలో చర్యలు తప్పవని ఎంఈవో-2 రామ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం విలేకర్లతో మాట్లాడుతు ప్రైవేట్ పాఠశాలలో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేయడం సమంజసం కాదన్నారు. అంతే కాక పాఠశాలలో యాజామన్యాలు విద్యార్థులకు యూనిఫారం, బ్యాడ్జీలు,బెల్టులు, నోట్‌పుస్తకాలు, పాఠ్యపుస్తకాలలు తప్పని సరిగా కొనాలని అధిక ధరలకు విక్రయిస్తున్నట్లుగా తన దృష్టికి వచ్చిందని ఇలాంటి వ్యవహారాపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఆలాగే పాఠశాలలో అన్ని మౌళిక వసతులు ఉండాలని, విద్యార్థులను వాహానాలకు ఫిట్‌నెస్ లేకుండా ఉన్నాయని అన్ని త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు కొన్ని పాఠశాలలలో నవోదయ, గురుకుల పాఠశాలలో సన్నద్ధం చేస్తామని స్టడీ అవర్స్ ,ట్యూషన్ పెడతామని ఆయన తెలిపారు.

## జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ల ఎంపిక



**తుగ్గలి,జూన్ 23,ప్రభాతవార్త:**
జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్(జేశాప్) జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లు గా తుగ్గలి మండల పాత్రికేయులు(వార్త), భార్గవ్ (ఉదయంన్యూస్) ఎంపికయ్యారు. కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ కార్యా లయం నందు జేఎస్ఎపి కర్నూలు, నందాఆ్యల ఉమ్మడి జిల్లాల మహాసభలను నిర్వహించరు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా జెషాప్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జిల్లా ఇన్‌చార్జ్ రమణారెడ్డి, జేషాప్ రాష్ట్ర నాయకులు వెంకటరెడ్డి హాజరై నూతన కార్యవర్గ కమిటీని ఎంపిక చేశారు. ఈ సంధర్భంగా నూతనంగా ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఎన్నికయిన వారు మాట్లాడుతు జేషాప్‌బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తోవి పాఠశాల హెచ్‌ఎంకు వీడ్కోలు



**కౌతాళం, జూన్23, ప్రభాతవార్త;**
మండలంలోని తోవి గ్రామ పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్న బసప్ప బదిలీ అయ్యారు. ఈ మేరకు సోమవారం తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్‌నాయుడు ఆధ్వర్యంలో స్థా ్నిక పాఠశాలలో హెచ్‌ఎంకు పూలమాలలు, శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సురేష్‌నాయుడు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షే మానికి హెచ్‌ఎం బసప్ప ఎంతో కృషి చేశాడన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. బసప్ప సార్ ఎక్కడా విద్యాభివృద్ధికి కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామలింగ, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, కూటమి నాయకులు సోమనాథ్, శంకర్, గణేష్, పాఠశాల చైర్మన్ లక్ష్మణ్, ఆంజనేయుఉ, బసవరాజు, విజయ్, నాగరాజు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ సర్వేయర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి



**దేవనకొండ, జూన్23, ప్రభాతవార్త;**
గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామ సర్వేయర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని గ్రామ సర్వేయర్ల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో ఎంఎస్ నంబర్ 1 ప్రకారం హేతుబద్ధీకరణలో భాగంగా మిగులు సిబ్బంది 4,722 మంది సర్వేయర్ల భవిష్యత్‌పై సమగ్ర నివేదిక సమర్పించాలన్నారు. జీవోఎంఎస్ నంబర్ 161 ప్రకారం గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ 2 హోదా మార్చినందున పే స్కేల్‌లో తగిన మార్పులు చేయాలన్నారు. అన్ని జిల్లాల్లో సీనియారిటీ లిస్టులను వెంటనే విడుదల చేయాలన్నారు. అర్హత కలిగిన వారు అందరికీ పదోన్నతి వచ్చేలా సర్వీసు రూల్స్‌లో తగిన మార్పు చేయాలన్నారు.

## గ్లోబల్ జీనియస్ పాఠశాలలో అడ్మిషన్లకు అనుమతి లేదు

**- ఎంఈఓ తిమ్మారెడ్డి**

**దేవనకొండ, జూన్23, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన దేవనకొండలోని గ్లోబల్ జీనియస్ పాఠశాలకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవని, అడ్మిషన్లు చేయరాదని ఎంఈఓ తిమ్మారెడ్డి తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గ్లోబల్ జీనియస్ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశానికి అనుమతి లేదన్నారు. దీనికి విరుద్ధంగా విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా గమనించాలన్నారు. అనుమతి కలిగిన పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు.

# సమాచారశాఖ డిఐపిఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్.పురుషోత్తం

**నంద్యాల, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి**



సమాచార పౌరసంబంధాల శాఖ జిల్లా డిఐపిఆర్ఓగా సిహెచ్.పురుషోత్తం సోమవారం పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో డిపిఆర్ఓగా విధులు నిర్వహిస్తున్న ప్రస్తుతం సాధారణ బదిలీపై నంద్యాలకు జిల్లాకు వచ్చానన్నారు. ఈ జిల్లాలో డిఐపిఆర్ఓగా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సలహాలు, సూచనలు పాటిస్తూ శాఖపరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమపథకాలు అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. కార్యాలయంలోఅందరు బాధ్యతాయుతంగా కలిసికట్టుగా కర్తవ్యనిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లాఅభివృద్ధిలో తమ వంతు భాగస్వామ్యులు కావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన డిఐపిఆర్ఓకు అభినందనలు తెలియజేశారు.

# ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించండి

**- పిజిఆర్ఎస్‌కు 325 దరఖాస్తులు**
**నంద్యాల, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి :**

పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులను నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో అందిన ఫిర్యాదులను స్వీకరించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అందిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. రీ ఒపెన్ అయిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో325మంది అర్జీదారులు సమస్యల పరిష్కారానికి పిజిఆర్ఎస్‌లో దరఖాస్తులు సమర్పించారు. దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపిస్తూ సకాలంలో పరిష్కరించాలని డిఆర్ఓ సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి మాజీ ఎమ్మెల్యే పై ఫిర్యాదు..



**ఆదోని జూన్ 23 ప్రభాతవార్త :**
దనాపురం గ్రామ సర్పంచి చంద్రశేఖర్ ను మీడియా సమావేశంలో కులం పేరుతో అవమానం.వైసీపీ మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మీడియా ముందు పదేపదే ఎస్సీ అన్నాడని దళిత నాయకులు ఆవేదన.. మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి తో పాటు ఎమ్మెల్సీ మధుసూదన్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.. కులం పేరుతో దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలని కూటమి నాయకులు టూ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి కు ఫిర్యాదు..

# మాజీ ఎమ్మెల్యేను కలిసిన వైసిపి నాయకులు



**తుగ్గలి,జూన్ 23,ప్రభాతవార్త:**
ఇటీవలే వైసిపి అధిష్టానం జాప్లా తాండా గ్రామానికి చెందిన నారయణనాఆయక్‌ను వైస్సార్ పార్టీ ఎస్టీ సెల్ రాయలసీమ జోనల్ విభాగం అధధ్యక్షులలు, తుగ్గలి దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు లక్కా నాయక్‌ను నియమించినందుకు కర్నూలులో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ మాపై నమ్మకం ఉంచి ఇచ్చినన భాధ్యతను శక్తివంచన లేకుండా పార్టీ కోసం అందరిని కలుపుకొని సమిష్టిగా పనిచేస్తామని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యాక్షుడు జిట్టా నగేష్‌యాదవ్, జడ్పీటిసి పులికొండ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యువతపోరుకు భారీగా తరలివెళ్లిన వైసీపీ యువత



**బనగానపల్లె, జూన్ 23, ప్రభాతవార్తః**
నంద్యాల జిల్లా కేంద్రంలో వైఎస్సార్‌సీపీ పార్టీ తలపెట్టిన యువత పోరు కార్యక్రమానికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆదేశాలతో పెద్ద ఎత్తున తరలివెళ్లిన బనగానపల్లె నియోజకవర్గం వైఎస్సార్‌పార్టీ యువ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం కార్యదర్శి ఈశ్వర్‌నాయక్, జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రచారకార్యదర్శి సిద్దం రెడ్డి రాంమోహన్‌రెడ్డి, బనగానపల్లె మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షులు సన్నల జనార్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌పార్టీ యువజన విభాగం అంబటి రవికుమార్‌రెడ్డి, పసుపల గ్రామ సర్పంచ్ మోహన్‌బాబు అవుకు మండల వైఎస్సార్‌సీపీ యువజన విభాగం కునుకుంట్ల రామన్న, కైప ప్రతాపరెడ్డి, వైఎస్సార్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

# ద్విచక్రవాహనాన్ని బోలేరో ఢీకొని ఒకరు మృతి

**బేతంచెర్ల, జూన్ 23, ప్రభాతవార్తః**



మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో ఆదివారం రాత్రి రోడ్డుపక్కలో ఉన్న ద్విచక్రవాహనాన్ని బోలేరో ఢీకొని విజయ్‌కుమార్ (25) అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. మృతుడు విజయ్‌కుమార్ అదేగ్రామానికి మహేష్‌లు ఇరువురు మద్దిలేటి స్వామి ముఖద్వారం వద్ద ద్విచక్రవాహనం నిలుపుకొని ఉండగా బేతంచెర్ల వైపు నుండి అతివేగంగా వెళ్తున్న బోలేరో వాహనం ఢీకొంది. దీంతో విజయ్‌కుమార్ అక్కడికక్కడే మృతిచెందారు. మహేష్ గాయాలకు గురికాక కర్నూలుకు తరలించారు. బాధితుడు మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లెకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె సి తిరుపాల్ తెలిపారు.

# మొలగవెల్లి పల్లెనిద్రలో రహదారిభద్రతపైఅవగాహన

**: గ్రామస్తులకు అవగాహన కల్పించిన సిఐ**
**ఆలూరు రూరల్, జూన్ 23, ప్రభాతవార్త**
కర్నూలు జిల్లా ఎస్పి, పత్తికొండ డిఎస్పి ఉత్తర్వుల మేరకు సోమవారం రాత్రి మొలగవెల్లి గ్రామంలో ఆలూరు సిఐ రవిశంకం రెడ్డి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సైబర్‌నేరాలు, మహిళా నేరాలు, రోడ్డు రహదారి భద్రత పట్ల ప్రజల్లో అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపటం నేరమని ప్రజలకు సిఐ అవగాహన కల్పించారు. ఆలూరు ఎస్ఐ మహబుబ్‌బాష, సిబ్బంది పాల్గొన్నారు.




# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న మంత్రి దామోదర నరసింహ

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్23, ప్రభాతవార్త**
శ్రీశైలం మల్లన్నను దర్శించుకునేందుకు తెలంగాణ రాష్ట్రం కుటుంబ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర నరసింహ కుటుంబ సమేతంగా సోమవారంనాడు ఆలయం వద్దకు చేరుకోవడం జరిగింది.వారికి ఆలయ రాజగోపురం వద్ద ఏఈఓ హరిదాసు,ఆలయ ఆదికారులు,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా,అర్చకస్వాములు తీర్ధప్రసాదములు అందజేసారు.తదుపరి ఆలయ అధికారులు శ్రీస్వామి వారి శేషవస్త్రములతో సత్కరించి,లడ్డు ప్రసాదములను అందజేసారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంతో భహుకరించారు.



# దేశం కోసం తన ప్రాణాలు అర్పించిన మహానేతకు శత వందనాలు..

**: ఆదోని ఎమ్మెల్యే డా పీవీ పార్థసారధి..**
**ఆదోని జూన్ 23 ప్రభాతవార్త:**
దేశం కోసం తన ప్రాణాలు అర్పించిన మహానేతకు శత వందనాలు ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి అన్నారు సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారత జాతీయత భావజాలానికి మార్గదర్శకుడైన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి ఎమ్మెల్యే పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారధి మాట్లాడుతూ ఈ “దేశాన్ని విభజన రాజకీయాల నుంచి కాపాడేందుకు, భారతీయత కోసం, జాతీయ సమగ్రత కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహానాయకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ అని అన్నారు. ఆయన నినాదమైన ఖిఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిశాన్ నహీ చలేంగేఖి అనే లక్ష్యం కోసం తన చివరి శ్వాస ఉన్నంత వరకు పోరాడారు అని తెలిపారు.“ కశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దు చేయడం ద్వారా, దేశాన్ని ఒకతాటిపైకి తీసుకురావడం ద్వారా, ముఖర్జీ గారి కలలను మోదీ గారు సాకారం చేశారు.



ఇది చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. అది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బలమైన నాయకత్వం వల్ల సాధ్యమైంది. ప్రతి బిజెపి కార్యకర్త డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జీవితాన్ని అధ్యయనం చేయాలి. ఆయన త్యాగాల్ని మన గుండెల్లో దాచుకోవాలి. దేశం కోసం, జాతీయత కోసం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండే తత్వాన్ని అలవరచుకోవాలి అని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేశాయ్ చంద్రన్న,జిల్లా మాజీ అధ్యక్షులు నీలకంఠ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర కుమార్ ,జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయ్ కృష్ణ , అసెంబ్లీ కన్వీనర్ శ్రీరాములు,మండలాల అధ్యక్షులు నాగార్జున,మహదేవ్,భాషా,ఉషా రాజ్, గోపి , అడ్వకేట్ లోకేష్ ,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతిపై బదిలీ అయిన.. ఉపాధ్యాయినీలకు సన్మానం

**- పాఠశాల ఆవరణలో పదోన్నతిపొంది బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులచే మొక్కలునాటే కార్యక్రమం..**
**- ట్రిపుల్ ఐటికి ఎంపికైన నలుగురు విద్యార్థినీలు...**




**వెల్దుర్తి, జూన్23, ప్రభాతవార్త**
వెల్దుర్తి పిఎం శ్రీ జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న నలుగురు ఉపాధ్యాయినీలకు హెడ్మాస్టర్లుగా పదోన్నతిపై బదిలీ అయ్యింది.ఉపాధ్యాయినీలు రాధాదేవికి నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం బూర్గల హైస్కూల్‌కు, విజయకు గడివేముల హైస్కూల్‌కు,వీరితో పాటు శంకరమ్మ,రామలక్ష్మీలు హైస్కూల్స్ హెచ్‌ఎంలుగా పదోన్నతితో బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా వెల్దుర్తి బాలికల ఉన్నతపాఠశాల ఆవరణలో పాఠశాల విద్యాకమిటీ ఛైర్మెన్ దాదిపోగు రాజేష్ ఆధ్వర్యంలో హెచ్‌ఎం చంద్రావతి అధ్యక్షతన సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా వారు విధులు నిర్వహించిన పాఠశాలలో తీపి గుర్తుగా ఆ ఉపాధ్యాయినీలు హెచ్‌ఎం,ఛైర్మెన్‌తో కలిసి మొక్కలు నాటి నీరు పోశారు.అనంతరం బదిలీ అయిన ఉపాధ్యాయినీలకు హెచ్‌ఎం చంద్రావతి,ఛైర్మెన్ దాదిపోగు రాజేష్,ఉపాధ్యాయినీలు శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.విద్యార్థినీలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**-వెల్దుర్తి పిఎం శ్రీ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో నలుగురు విద్యార్థినీలు ట్రిపుల్ ఐటికి ఎంపిక..**
వెల్దుర్తి పిఎం శ్రీ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో నలుగురు విద్యార్థినీలు ట్రిపుల్ ఐటికి ఎంపిక అయ్యారని హెచ్‌ఎం చంద్రావతి అన్నారు. కనీష్, సౌమ్య వీరిద్దరూ ఆర్కే వల్లి ట్రిపుల్ ఐటికి,మేఘన,లావణ్యలు అనే విద్యార్థినీలు ఒంగోలు ట్రిపుల్ ఐటికి ఎంపికయ్యారు.వీరిని హెచ్‌ఎం,






పాఠశాల విద్యాకమిటీ ఛైర్మెన్ దాదిపోగు రాజేష్, ఉపాధ్యాయినీలు ప్రత్యేకంగా అభినందించారు.ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థినీలతో ర్యాలీ నిర్వహించారు.

# రెవెన్యూ తీరుతో సన్నకారు, చిన్నకారు రైతులకు ఇబ్బందులు

**: సిపిఐ కార్యదర్శి భాస్కర్, రుద్రవరం మండల కార్యదర్శి పి.బాలనరసింహులు**



**రుద్రవరం, జూన్ 23, ప్రభాతవార్త**
రెవెన్యూ తీరుతో సన్న, చిన్నకారు రైతులు ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ ఆళ్లగడ్డ కార్యదర్శి కె.భాస్కర్, రుద్రవరం మండల కార్యదర్శి పి.బాలనరసింహుడులు అనా న్నరు. వారు సోమవారం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రీసర్వే జరిగిన ప్రతి గ్రామంలో చనిపోయిన వ్యక్తి పేరుమీద 10నుంచి 20 ఎకరాల పొలం, 60 ఎకరాల పొలం, గ్రామంలోని లేని వ్యక్తి కూడ 10ఎకరాల పొలం ఇలా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఒక ఒక్కొ గ్రామంలో పది నుంచి 20మంది భూమిని రికార్డుల్లో ఎక్కించారన్నారు. సన్నచిన్నకారు రైతులైనవారికి ఎకరా, రెండెకరాలు ఉన్న వ్యక్తులకు ఆధార్ లింకుపేరుతో జాయింటు ఎల్పీఎంల పేరుతో పది ఎకరాల పొలాన్ని వారిపేరున ఆన్‌లైన్ చేశారన్నారు. దీంతో ప్రభుత్వ సంక్షేమపథకాలు అందకపోగా రేషన్‌కార్డులు కోల్పోతున్నారన్నారు. తహశీల్దార్లు, విఆర్ఓలు ఏమి చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. తప్పుల వల్ల ప్రజలు సంక్షేమపథకాలకు దూరం కావలసి వచ్చిందన్నారు. రెవెన్యూ వారు తప్పులను సరిదిదద్ది బాధితులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# యాంగటి శ్రీఉమామహేశ్వరస్వామి అమ్మవార్లకు పల్లకీసేవ

**బనగానపల్లె, జూన్ 23, ప్రభాతవార్తః**
బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రం అయిన యాగంటి శ్రీఉమా మహేశ్వరస్వామి అమ్మవార్లకు సోమవారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకీ మహోత్సవం నిర్వహించారు. ఈమేరకు ప్రదోషకాల ప్రత్యేక పూజల అనంతరం స్వామివార్ల ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించి పల్లకీ నందు కూర్చొండచేసి నంది మండపంలో వెంచ్చేపుచేసి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో పల్లకీ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పల్లకీసేవ అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు అర్చకులు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి పి చంద్రుడు, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వర్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణశర్మ, లోకనాధ్ శర్మ, చిన్న, దేవుడు, రాఘవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మ, ఆలయ సిబ్బంది రమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# క్రిష్ణగిరి డిప్యూటి తహసీల్దార్‌గా రాజేశు

**క్రిష్ణగిరి, జూన్23, ప్రభాతవార్త**



క్రిష్ణగిరి డిప్యూటి తహసీల్దార్‌గా రాజేశు సోమవారం విధుల్లో చేరారు.ఈయన ఓర్వకల్లులో డిప్యూటి తహసీల్దార్‌గా పనిచేస్తూ బదిలిపై ఇక్కడకు వచ్చారు.ఇక్కడ డిప్యూటి తహసీల్దార్‌గా పనిచేస్తున్న లక్ష్మిరాజు బదిలిపై కర్నూలుకు వెళ్లారు.ఈ సందర్బంగా తహసీల్దార్ ప్రకాశ్‌బాబు రెవెన్యూ సిబ్బంది వీరి ఇరువురికి సన్మాణం చేశారు.వారు మండల ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకు న్నారు.కొత్తగా వచ్చిన డి.టి కూడ ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులోఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఓలు రాజ శేఖర్‌రెడ్డి,అయ్యన్న,తలారి వెంకటేశ్వర్లు, నారయణ, మైము న్నీసా,గిడ్డయ్య,శ్రీధర్,ప్రహ్లాద తదితరులు పాల్గొన్నారు.

# కోసిగి ఇంచార్జీ ఎంపిడివోగా ఈశ్వరయ్యస్వామి బాధ్యతలు..

**కోసిగి, జూన్ 23, ప్రభాతవార్త :**



కోసిగి మండల అభివృద్ధి ఇంచార్జీ అధికారిగా ఈశ్వరయ్య స్వామి నియామకం జరిగింది..ఇక్కడ ఇంచార్జీ ఎంపీడీవోగా విధులు నిర్వర్తిస్తున్న వెంకటేశ్వర్లుబదిలిలో భాగంగా ప్యాపిలి ఎంపీడీవో కార్యాలయంకు వెళ్లారు.. కాగా ఆయన స్థానంలో ఆలూరు రెగ్యులర్ ఎంపీడీవోగా విధులు నిర్వర్తిస్తున్నఈశ్వరయ్య స్వామికి కోసిగి మండలం కూడా కట్టబెట్టారు.. దీంతో సోమవారం ఆయన కోసిగిలోని ఎంపీడివో కార్యాలయంలో ఇంచార్జీ బాధ్యతలనుస్వీకరించారు..గతంలో ఈయన మేజరు గ్రామ కోసిగి పంచాయతీ మేజరు కార్యదర్శిగా పనిచేసాడు.. అలాగే ఈవోఆర్‌డిగా, డిప్యూటిఎంపీడీవోగాకూడా విధులు నిర్వహిస్తున్న ఈశ్వరయ్య స్వామికి ఆలూరు రెగ్యూలర్‌గా ఇస్తూనే కోసిగికి అదనపు బాధ్యతలను నిర్వహించేలా జిల్లా అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు..

# నిధుల జల్లు గోరుకల్లు రిజర్వాయరును నిలబెడుతుందా?

**: బొజ్జాదశరథరామిరెడ్డి**
**నంద్యాల, జూన్ 23, ప్రభాతవార్త ప్రతినిధి**



గోరుకల్లు రిజర్వాయరుకు అనుమతులు లభించి 30సంవత్సరాలైనా పూర్తి కాకపోవడం అటుంచి అసంపూర్తిగా నిర్మాణమైన రిజర్వాయరు ఆచూకీ లేకుండ పోయే పరిస్థితి నెలకొందని రిజర్వాయరు నిర్మాణానికి కృషి చేయవలసిన నాయకులు ఆపని చేయకపోగా రిజర్వాయరులో నీరు నిలబెట్టాం అని గొప్పలు చెప్పుకొనడానికి ఆత్రపడుతున్నారని రాయలసీమ సాగునీటిసాధన సమితి ఆగ్రహ వ్యక్తం చేసింది. ఈ మేరకు సోమవారం నంద్యాల సమితి కార్యాలయంలో గోరుకల్లు రిజర్వాయరుపై బొజ్జాదశరథరామిరెడ్డి ఒక ప్రకటనను విడుదల చేశారు. గోరుకల్లు రిజర్వాయరు నిర్మాణం, మరమ్మత్తులకు వరద వెల్లువలాగా నిధులు రావలసి ఉంటే నిధులు జల్లు అంటూ వెక్కిరిస్తూ ఎన్నేళ్లు రాయలసీమ సమాజాన్ని పాలకులు చులకనగా చూస్తారని బొజ్జాదశరథరామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఘనంగా శ్రీ విజయీంద్ర తీర్థుల ఆరాధన వేడుకలు



**మంత్రాలయం, జూన్23, ప్రభాతవార్త;**
మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో శ్రీ విజయీంద్ర తీర్థుల ఆరాధన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. తమిళనాడులోని కుంభకోణంలో వెలిసిన శ్రీ విజయీంద్ర తీర్థుల బృందావనానికి ఉదయం నుంచే విశేష పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం, మహామంగళహారతి తదితర విశేష పూజలు చేశారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. తరలివచ్చిన భక్తులకు పీఠాధిపతి తమ అనుగ్రహ సందేశమిచ్చారు. భక్తులను ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

# శ్రీశైల మల్లన్నకు సోమవారం సేవలు



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్23, ప్రబాతవార్త**
శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ,మల్లికార్జున స్వామివార్లకు సోమవారం సేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో స్వామిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులకు సహస్త్రదీపార్చన జరిపారు.ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు,హరతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు.అనంతరం ఉభమదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు.మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్ధంగా దీపార్చన, వెండిరథసేవలు నిర్వహించడం అనవాయితి.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,అర్చకస్వాములు,వేద,అగమ పండింతులు పాల్గొన్నారు.